# గణతంత్ర సంబురం

- కన్నుల పండువగా రిపబ్లిక్ వేడుకలు
- ప్రతివీధిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పలు కూడళ్లలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, యువజన, కుల సంఘాల నాయకులు తదితరులు జాతీయ జెండాలను ఎగురవేసి రిపబ్లిక్ ఉత్సవాలను జరుపుకున్నారు.

ఓయూ ఆర్ట్స్ కళాశాలలో జెండా ఆవిష్కరణ అనంతరం వందనం చేస్తున్న ఓయూ వైస్ చాన్స్‌లర్ రవీందర్, అధికారులు

సీతాఫల్‌మండిలో చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, తదితరులు

గాంధీ మెడికల్ కాలేజీలో జాతీయ జెండా ఎగురవేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇందిర, హాజరైన అధ్యాపకులు, సిబ్బంది

వారాసిగూడలో గంగపుత్ర సంఘం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న నాయకులు

గాంధీ దవాఖాన వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, తదితరులు

సికింద్రాబాద్‌లోని ఆర్‌ఆర్‌సీ గ్రౌండ్‌లో..

ముషీరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

బోయిన్‌పల్లిలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

తిరుమలగిరిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్

లాల్‌బజార్ మహంకాళి ఆలయ ప్రాంగణంలో ఆటో యూనియన్ కార్మికులు ఏర్పాటు చేసిన జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న ఎస్సై రాజశేఖర్‌రెడ్డి, నేతలు మార్టిన్

జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం వందనం చేస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, తదితరులు

బేగంపేట్: బేగంపేట్ బ్రాహ్మణవాడిలోని రామానందతీర్థ మెమోరియల్ కమిటీ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు, సురభి సోలార్ డైరక్టర్ శేఖర్ మారంరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు నరేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

అడిక్‌మెట్‌లో బీఆర్ఎస్ నేత ఎంఎన్ శ్రీనివాసరావు..

వారాసిగూడలో కార్పొరేటర్ కంది శైలజ..

బోయిగూడ కళారంగ్‌కాలనీలో కార్పొరేటర్ హేమలత

ఓయూ క్యాంపు బస్తీలో చిన్నారులతో కలిసి జెండా ఆవిష్కరించిన బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆలకుంట హరి

## ఫుడ్ ఫెస్టివల్ విజయవంతం

అమీర్‌పేట్, జనవరి 26: జెక్‌కాలనీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఫుడ్ ఫెస్టివల్ విజయవంతమైంది. 170కిపైగా ఏర్పాటైన స్టాళ్లలో కాలనీకి చెందిన మహిళలు ఉత్సాహంగా భిన్నరకాల రుచులను ఇక్కడ వండి వడ్డించారు. ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మల్లు ప్రసాద్, దేవభక్తుని రాజశేఖర చందు, ఆహారోత్సవ సమన్వయకర్త డాక్టర్ వెంకట్ సోమల పర్యవేక్షణలో కొనసాగిన ఫుడ్ ఫెస్టివల్‌ను కాలనీవాసులు ఆస్వాదించారు. నిర్వహణకు ఏర్పాటు చేసిన వివిధ కమిటీలకు చెందిన ప్రతినిధులు సీహెచ్ అనంతరెడ్డి, ఎస్.అన్నపూర్ణ (దేవాదాయ శాఖ సహాయ కమిషనర్), కంజర్ల సదాశివ యాదవ్, విశ్వనాథరాజు, టి.శివారెడ్డి, భాస్కర్‌రావు, నాగిరెడ్డి, డీఎస్ రావు పాల్గొన్నారు.

## తక్షణమే వర్గీకరణ అమలు చేయాలి

సమావేశం అనంతరం అభివాదం చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 26: రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ జాప్యం చేసినట్లుగా ఎస్సీ వర్గీకరణ అమలులో చేయకూడదని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. తక్షణమే వర్గీకరణను అమలు చేసి, జరిగిన నష్టాన్ని పూడ్చాలని కోరారు. సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్‌టీఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్ ఆధ్వర్యంలో '57 ఎస్సీ కులాల మేధోమథనం' ఓయూ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ గజవెల్లి ఈశ్వర్, 57 ఎస్సీ కులాల రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం, నాగుల శ్రీనివాస్‌యాదవ్, డాక్టర్ రాజమౌళి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సామాజిక వెనుకబాటు ఆధారంగా వర్గీకరణ చేయాలని అన్నారు. ఉపకులాల న్యాయబద్ధమైన వాటాను తేల్చాలని అభిప్రాయపడ్డారు. ఎస్సీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచి, వర్గీకరణలో అత్యధికంగా వెనుకబడిన ఉపకులాలకు ఎక్కువ వాటాను కేటాయించాలని కోరారు. సుప్రీం తీర్పును అనుసరించి, వర్గీకరణ అమలుకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వేల గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమానికి పూర్తి మద్దతుగా నిలుస్తామని చెప్పారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మంగేశ్, పశుపతి, గౌరీశంకర్, తులసీరామ్, సాలమ్మ, భిక్షపతి, స్వామి, అశోక్, వెంకట్‌ప్రసాద్, రాము, సంపత్, మనోజ్, శివ, గణేశ్, సుమంత్, రాజేశ్, ఉదయ్, రాజు, మహేశ్, ఉదయ్, మహేశ్, నవీన్‌రాజ్, హరీశ్, మధు, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

అమీర్‌పేట్, జనవరి 26: అమీర్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.హనుమంతరావు సోదరుడు గణేశ్ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బల్కంపేట బీజేఆర్‌నగర్‌లోని నివాసానికి వెళ్లి గణేశ్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు దాడి ప్రవీణ్‌రెడ్డి, కూతురు నర్సింహ, వనం శ్రీనివాస్, కట్టా బలరామ్ తదితరులున్నారు.

### కమెండేషన్ అవార్డు

అమీర్‌పేట్, జనవరి 26: 2024లో నగరంలో తలెత్తిన వరదలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో రెడ్‌క్రాస్ యువజన విభాగం తరపున బాధితులకు సహాయక చర్యలు అందించడంలో సమర్ధవంతంగా వ్యవహరించిన సంస నగర యువజన విభాగం కన్వీనర్ మణిదీప్‌కు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కమెండేషన్ అవార్డును ఇచ్చి సత్కరించారు.

నగర యువజన విభాగం కన్వీనర్ మణిదీప్‌కు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కమెండేషన్ అవార్డును అందజేస్తున్న దృశ్యం

## కుల, మతాంతర వివాహాలను ప్రోత్సహించాలి

కొరియోగ్రాఫర్ సుబ్రాంత్‌ను సన్మానిస్తున్న అతిథులు

కవాడిగూడ, జనవరి 26: కుల నిర్మూలన సంఘం 53వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఇందిరాపార్కులో కుల, మతాంతర వివాహితుల మేళా జరిగింది. పలువురు దంపతులను ఈ సందర్భంగా పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథులుగా తెలంగాణ హైకోర్టు జస్టిస్ డాక్టర్ గురిజాల రాధారాణి, మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య, ప్రజాగాయని విమలక్క హాజరవగా విశిష్ట అతిథులుగా డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి, మూడనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షుడు బైరి నరేశ్, కుల నిర్మూలన సంఘం అధ్యక్షుడు ఎండీ వహీద్, ఉపాధ్యక్షులు వై.జ్యోతి, సయ్యద్ యూసుఫ్‌బీ, డి.జగదీషం, డాక్టర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి డీఎల్ కృష్ణచంద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కులాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మెరుగైన సమాజం కోసం కుల, మతాంతర పెండ్లిలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. 53 ఏండ్లుగా మేళాను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కుల నిర్మూలన సంఘం నాయకులు రఫి, కె.సురేశ్, లక్ష్మిదేవి, నందకుమార్, స్వరాజ్యలక్ష్మి, అలివేలు మంగ, జగదీశ్వర్, ఈశ్వర్‌లింగం పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలకు కొరియోగ్రాఫర్‌గా వ్యవహరించిన సుబ్రాంత్‌ను సత్కరించారు.

## వడ్డెర సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 26: శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. మాణికేశ్వరీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపిటి జైపాల్, వడ్డెర ఆత్మగౌరవ సముదాయ ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణరాజు, ట్రస్టీ డైరెక్టర్ డాక్టర్ ఓర్సు కృష్ణయ్య, వడ్డెర సంఘం తెలంగాణ (గన్ను దెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు ఏత్తరి అంతయ్య, సొసైటీ అధ్యక్షుడు గండికోట కుమార్ పాల్గొన్నారు.

## పద్మశాలీలు అన్నిరంగాల్లో రాణించాలి

పద్మశాలి మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, జనవరి 26: ముషీరాబాద్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఇందిరాపార్కులో ఆదివారం పద్మశాలీ రాజకీయ చైతన్య వేదిక సభను నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ ఎంపీ రాపోలు ఆనంద్‌భాస్కర్, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, కార్పొరేటర్లు జి.రచనశ్రీ, పావని, సుప్రియ, బండారు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఐకమత్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ముషీరాబాద్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు అతినగరం సుదేశ్ అధ్యక్షతన కార్యక్రమంలో జరిగింది. ఉపాధ్యక్షులు శేరిపల్లి గణేష్, బింగి నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బొమ్మర్ల సతీష్, కోశాధికారి సోమ సతీష్, ఆంజనేయులు, సుదర్శన్, కందగట్ల స్వామి, దుగ్యాల రాజు, బోనం ఊర్మిల, అర్శనపల్లి సుజాత, శ్రీనివాస్, ఏనుగు వినయ్‌కుమార్, సంజీవకుమార్, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The Public in general are here by inform that my client Gornakonda Shyam Kumar S/o G.Satyanarayana, age 37 years, occ: IT Employee, R/o H/o. 12-13-1210, Street No. 10, Tarnaka, near Nalla Pochamma temple Secunderabad-500017, presently residing at 15807 Clems Creek Lane # 2105 Charlotte, North Carolina 28277, mob:- +1(803)5797472. Entered into an agreement with its GPA holder kollegal Ramkesari Pradyumna S/o. Krishnaswamy RamKesari, Aged about 64 years, Occupation: Business, R/o. H.no. Plot no 347, Housing Society, Sainathpuram, A.S. Rao nagar, Secunderabad, ECIL, Telangana-62, Mobile:- 9010744406. In respect of the said property house no : 12-13-1173, plot no -5, IN Survey No 139, 140, 141, 144, to 147, 149/6 situated at street no 10, Tarnaka, Secunderabad. My client already paid an substantial amount to the said Gpa holder as an advance sale consideration and he is intending to complete the sale transaction with the house owner by names Hansa Bhasker Iyer and Sanjay Iyer who are the legal heirs of the late Janaki Narayanaswamy Iyer by entering into agreement of sale, sale deed into his favour any person or persons having any objections or claims what so ever on the said property may approach under signed with appropriate and releveant document with in 14 days from the date of publication of the notoce failing with my client shall proceed execution of any registered deeds in his name by said vendors and there GPA holders, deemed as no objection or claims with regard to the said property and there after no claim shall be entertained

Sd/- **KISSHORE TIRUMALA**
Advocate
R/o: 4-1-216, Street No.7,
Kartikeyanagar, Nacharam, 500076.
**Mob:- 9963900009**

సికింద్రాబాద్‌లోని ఆర్‌ఆర్‌సీ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. రైల్వే పోలీసుల విన్యాసాలు చూపరులను ఆశ్చర్యపరిచాయి. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు, ఎన్‌సీసీ విద్యార్థుల కవాతు అందరినీ ఆకట్టుకున్నాయి.